# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 318 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.14.03.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మార్చి 17, 18వ తేదీల్లో బీసీ, ఎస్సీ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

17, 18వ తేదీల్లో బీసీ, ఎస్సీ బిల్లులకు ఆమోదముద్ర.. 19న బడ్జెట్

24, 25, 26వ తేదీల్లో బడ్జెట్ పద్దులపై చర్చ

27న ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం తర్వాత సభ నిరవధిక వాయిదా

బీఏసీలో అధికార, ప్రతిపక్ష పార్టీల నిర్ణయం

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు కొనసాగనున్నాయి. 19వ తేదీన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిన బీఏసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మీటింగ్కు సీఎం రేవంత్, ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకావాల్సి ఉండగా, ఇద్దరూ అటెండ్ కాలేదు. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ హాజరై సమావేశాల షెడ్యూల్పై చర్చించారు.

బీఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం. 13,15వ తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీ లో చర్చ ఉంటుంది. ప్రభుత్వం తరపున సమాధానాలు ఉంటాయి. 14న హెూలీ, 16న ఆదివారం సభకు బ్రేక్ ఉంటుంది. 17న బీసీ రిజర్వేషన్లపై బిల్ ప్రవేశపెట్టి చర్చ నిర్వహిస్తారు. దీనికి ప్రభుత్వం తరపున సమాధానం ఉంటుంది. 18న ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చర్చించిన అనంతరం బీసీ, ఎస్సీ బిల్లులకు సభ ఆమోదం తెలపనున్నది. 19న బడ్జెట్ ప్రవేశపెట్టి 20న సెలవు ఇవ్వనున్నారు. ఈ నెల 21, 22న బడ్జెట్ పై చర్చ నిర్వహించి ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. 24, 25, 26వ తేదీల్లో బడ్జెట్ పద్దులపై చర్చ చేసి 27న ద్రవ్య వినిమయ బిల్లుకు సభ ఆమోదం తెలిపాక సభ నిరవధికంగా వాయిదా పడనున్నది.

బీఏసీ మీటింగ్కు హాజరుకాని రేవంత్, కేసీఆర్

కీలకమైన బీఏసీ మీటింగ్ కు సీఎం, ప్రతిపక్ష నేత హాజరు కావాల్సి ఉన్నా ఇద్దరూ రాలేదు. గవర్నర్ స్పీచ్ ముగిసిన తర్వాత ప్రతిపక్ష నేత హెూదాలో బీఏసీ మీటింగ్కు కేసీఆర్ వస్తారని భావించినా.. అసెంబ్లీ హాల్ నుంచి నేరుగా ఆయన ఇంటికి వెళ్లిపోయారు. ఈ సారి కేసీఆర్ అటెండ్ అవుతారని అనుకున్నామని, కానీ.. హాజరుకాకపోవడం ఆశ్చర్యపరిచిందని పలువురు మంత్రులతో పాటు బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్ లో ఉన్నప్పటికీ బీఏసీ మీటింగ్ కు రాలేదు.

## నేడు కేంద్రమంత్రి జై శంకర్ తో సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో విదేశా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్,తో బేటి కానున్నారు ఇందుకోసం బుధవారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. జై శంకర్ తో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడ కూడా పాల్గొనట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం జైశంకర్ విదేశీ పర్యటనలో ఉండగా. బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకుంటారని సమాచారం. కాగా వీరి ఇరువురి భేటీపై స్పష్టత రానుంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆకస్మిక పర్యటన వెనుక గల కారణం ఏమిటంటే.. తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విషయం చర్చించేం దుకు విదేశాంగశాఖ మంత్రితో సీఎం సమావేశం అవుతున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో పలువురు కీలక నిందితులు విదేశాల్లో తలదాచుకుంటుండగా.. వారిని ఎలాగైనా స్వదే శానికి రప్పించి, శిక్ష పడేట్లు చేయాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. రాష్ట్రానికి సంబంధించి వీటితోపాటు విదేశీ వ్యవహారాల శాఖతో ముడిపడిన వ్యవహారాలు చర్చించనున్నట్లు తెలిసింది



## జగన్, కేసీఆర్‌లకు చివరి చాన్స్

ఏపీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

రాజకీయాల్లో అవకాశాలు వచ్చినప్పుడు వినియోగించుకోవాలి.. కానీ అవకాశాలు సృష్టించుకోవడం అంత తేలికైన విషయం కాదు. ఇప్పుడు రాజకీయంగా క్రాస్ రోడ్స్ లో ఉన్న బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు, వైసీపీ అధినేత జగన్ కు ఓ చాన్స్ వచ్చింది. ఈ రెండు రాజకీయ పార్టీల అధినేతలు తమ అవకాశాలను సృష్టించుకునే విషయంలో పూర్తిగా వెనుకబడిపోయారు. కానీ ఇప్పుడు వెదుక్కుంటూ ఓ అవకాశం వచ్చింది. అది స్టాలిన్ రూపంలో .

మోదీపై పోరాటానికి పిలుపునిచ్చిన స్టాలిన్

స్టాలిన్ దక్షిణాది సెంటిమెంట్ ను మరింత పెంచి.. బీజేపీకి దక్షిణాదిలో చోటు లేకుండా చేయాలని డిసైడయ్యారు. అందుకే ప్రత్యేకంగా సమావేశం పెట్టి దక్షిణాదికి చెందిన ప్రముఖ పార్టీలను పిలుపుస్తున్నారు. ఆయన ప్రతినిధులు హైదరాబాద్, విజయవాడ వచ్చి సమావేశానికి రావాలని జగన్, కేసీఆర్‌లను ఆహ్వానించారు. ఇది వారికి వచ్చిన గొప్ప అవకాశం అనుకోవచ్చు. ఎందుకంటే రెండు పార్టీలకూ ఇప్పుడు వెళ్తున్న దారి పరోక్షమే.

ప్రత్యక్షంగా ఏదో ఓ దారి చూసుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది.

బీజేపీతో దోస్తీ కష్టమే పోరాటమే శరణ్యం

బీజేపీని ఎదిరించి బతికి బట్టకట్టే పరిస్థితి లేదని కేసీఆర్, జగన్ అనుకుంటున్నారేమో తెలియదు కానీ వ్యతిరేకించకపోతే మాత్రం ఆ పార్టీలు నిర్వీర్యం అయిపోతాయి. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే బీజేపీ నోట చిక్కింది. ఇంకా కొద్ది రోజులు పోతే



బీఆర్ఎస్ ఉనికిని బీజేపీ దెబ్బతీస్తుంది . అయినా కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై కేటీఆర్ మాట్లాడుతున్నారు. కానీ అది బీజేపీ యాంగిల్లో కాదు. ఇక్కడే వారి చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది. అలాగే జగన్ కూడా. తమ వ్యతిరేక పార్టీలతో ఎన్డీఏ కూటమిగా ఏర్పడితే ఆ కూటమికే మద్దతివ్వాల్సిన దౌర్భాగ్య పరిస్థితి వైసీపీ. ఇలాంటి పరిస్థితిని ఎందుకు దూరం చేసుకోకూడదు.

పోరాడితే పోయేదేం ఉంటుంది?

పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్ప అని గుర్తు చేసుకుంటే.. ఈ రెండు పార్టీల అధినేతలు ధైర్యం చేసి స్టాలిన్ సమావేశానికి వెళ్తారు. అక్కడ బీజేపీని చీల్చి చెండాడుతారు. ఆ తర్వాత అదే పద్ధతిలో బీజేపీని ప్రత్యర్థిగా చేసుకుంటారు . అలా చేసుకోవడం వల్ల ఈడీ, సీబీఐలు వస్తాయని భయపడతారేమో కానీ అలా రావడం వల్ల కూడా వారికి రాజకీయ ప్రయోజనం ఉంటుంది. మరి ఈ ఇద్దరు అగ్రనేతలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారా?


## ఎక్స్ లో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్




విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 13

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని . విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియాద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్యఆలోచన బాగుంది. అభినందనలు..అంతా కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం.. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

## తొలి తరం దిగ్గజ క్రికెటర్ కన్నుమూత




## రాబోయే 5 ఏళ్లలో ఏపీలో 6,702 కొత్త డెయిరీలు: అమిత్ షా

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించిందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన రాత పూర్వకంగా బదులిచ్చారు.శ్వేత విప్లవం 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 56,586 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో 6,702 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేస్తాం. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు(ఎన్డీడీబీ) ఆధ్వర్యంలో వీటిని నెలకొల్పుతాం. మొత్తం పాల ఉత్పత్తిలో ఏపీ వాటా 6 శాతం అని అమిత్ షా తెలిపారు.



## తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 13

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. అయితే, ఈ తీర్మానం చర్చ సందర్భంగా మాజీ మంత్రులు వర్సెస్ మంత్రులుగా మాటల దాడి కొనసాగింది. అయితే, స్పీకర్ ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో తీవ్ర గందరగోళానికి దారితీశాయి. గవర్నర్ ప్రసంగంపై జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ. 36 నిమిషాల గవర్నర్ ప్రసంగం లో 360 అబద్ధాలు చెప్పిం చారని ఫైర్ అయ్యారు. ప్రసంగం చదివేటప్పుడు గవర్నర్ మనసు ఎంత నొచ్చుకుందోనని కామెంట్ చేశారు. రైతుల గురించి సభలో మాట్లాడుతుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. దీంతో అధికార పార్టీ నేతలు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం విప్ శ్రీనివాస్ కలుగజేసుకొని గవర్నర్ కు గౌరవం ఇవ్వాలని, ఇదేం పద్ధతి అంటూ జగదీశ్ రెడ్డిపై మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగాన్ని తప్పుదోవ పట్టించింది తాము కాదు.. కాంగ్రెస్ పార్టీనేనని జగదీశ్ రెడ్డి అన్నారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. బీఆర్ఎస్ వైఫల్యాలను తమ సభ్యులు చెప్పారని, గత పదేళ్లలో చేయలేనిది తాము ఏడాదిలోనే చేసి చూపించామని అన్నారు. ఈ క్రమంలో స్పీకర్ కల్పించుకొని గవర్నర్ ప్రసంగంలోని అంశాలే మాట్లాడాలని సూచించా రు. అయితే, స్పీకర్ వ్యాఖ్య పట్ల జగదీశ్ రెడ్డి అభ్యం తరం వ్యక్తం చేశారు. సభా సాంప్రదాయాలకు ఏది విరుద్ధమో చెప్పాలి.. సభ స్పీకర్ సొంతం కాదు, ఈ సభ అందరిది అంటూ వ్యాఖ్యానించారు. స్పీకర్ స్పందిస్తూ తనను ప్రశ్నించ డమే సభా సంప్రదాయా లకు విరుద్ధమని అనడం తో.. జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. జగదీశ్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆయన్ను సభ నుంచి



సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో సభకు కొద్దిసేపు వాయిదా వేస్తూ స్పీకర్ నిర్ణయించారు. ఆ తరువాత మంత్రి శ్రీధర్ బాబుతో బీఆర్ ఎస్ ఎమ్మె ల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్ భేటీ అయ్యి సభ లో జరిగిన గందరగోళంపై చర్చించారు. అయితే, సభలో జగదీశ్ రెడ్డి కామెంట్స్ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి శ్రీధర్ బాబు తీసుకెళ్లారు. సస్పెండ్ చేసే విషయాన్ని చర్చించారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉప్పర్ పల్లి యందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా అఖిల, డీఈవోగా నవీన్ ,ఎంఈఓ గా అజీమ్ ప్రధానోపాధ్యాయులుగా బి నవీన్, ఉపాధ్యాయులుగా అవంతిక,హారిక, జ్యోతి, కె అవంతిక,సన, రామ్ చరణ్, అక్షయ్ కుమార్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది.వారికి ఉపాధ్యాయులు పడుతున్న శ్రమ బోధపడిందని తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శివమ్మ ,ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు రాకేష్ కుమార్,జగదీష్ , పావని తదితరులు పాల్గొనడం జరిగింది.

# న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా జక్లేర్ గ్రామం నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం.... న్యూ శాంతినికేతన్ ప్రిన్సిపల్ భీమ్ రెడ్డి .. విద్యార్థినీ విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని న్యూ శాంతినికేతన ప్రిన్సిపాల్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.డీఈవోగా ఆదిత్య, ఎంఈఓ గా సాయినంద్ గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా ధనుష్,పీఈటీగా జశ్వ%శీ%త్ ఛాత్రోపాధ్యాయులుగా రక్షిత రెడ్డి,రామేశ్వరి,కే. శివప్రసాద్,హరినాథ్ గౌడ్, శశికాంత్ గౌడ్,అరుణ్,బి.శివ ప్రసాద్,భాను ప్రసాద్, నీరటి భవాని ప్రసాద్,ఖలీల్,సాయి కృష్ణ లు వ్యవహరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చక్కటి వేషాధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి,ఉపాధ్యాయులు సిద్రా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మహేష్ గౌడ్,అరుణ,రాధిక, ప్రభావతి,అనిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై హల్ చల్ చేసినఅఘోరి



రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ మార్చి 13

మరోసారి రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల లో బట్టలు లేకుండా నడి రోడ్డు పై హల్చల్ చేసిన లేడి అఘోరి. పోలీసులను సైతం ఇబ్బంది పెట్టిన లేడి అఘోరి.

# ఆకతాయిల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా 'శక్తి టీమ్స్'



విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 13

ఆరుగురు సభ్యులతో ఐదు బృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు. శక్తి టీమ్స్ పర్యవేక్షణాధికారిగా అదనపు ఎస్పీ (పరిపాలన) ఒక్కొక్క బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తారన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

# భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు.. సంసారం నాశనమైపోతుందని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపో యారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నా రని,పురుష మా లోకం లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తు న్నదంతా సారాకు తగలే స్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది. బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు.. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తు న్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాది స్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. బుధవారం పోలీ సులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లిన బాధితులు.. సారాను అడ్డుకోవాలని కోరారు.

# హోలీ పండుగ వేళ పోలీసుల ఆంక్షలు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

కులాలు, మతాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా నిర్వహించుకునే పండుగల్లో హోలీ ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఆరోజున ఉత్సాహంగా రంగులు పూసుకొని ఆనందంగా గడుపుతుంటారు. హోలీ పండుగ ఈ ఏడాది శుక్రవారం(14-03-2025) నాడు జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు పలు ఆంక్షలు విధించారు. 14వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ 6 గంటల వరకు ఆంక్షలు విధించారు. రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాదు.. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ అవినాష్ మహంతి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు హోలీ రంగులతో ఇబ్బందిపడే వారు ఇంట్లోనే ఉండాలని.. బయటకు వచ్చేవారికి విశాల దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఇదిలా ఉండగా. ప్రస్తుతం రంజాన్ మాసం. కావడం, హోలీ పండుగ శుక్రవారం రావడంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హోలీ వేళ రోడ్ల మీద తిరిగే వారిపై రంగులు చల్లడం కామన్.. అయితే. రంజాన్ మాసం.. పైగా శుక్రవారం కావడంతో ఆరోజున ముస్లింలు చాలా నిష్టగా ఉంటారు. ఈ క్రమంలోనే ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# గవర్నర్ కు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్



హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 13

గవర్నర్ ప్రసంగాన్ని అవమానపరిచేలా కేటీఆర్ మాట్లాడారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అధికారం పోయినా, ఆయనలో అహంకారం తగ్గలేదని దుయ్యబట్టారు. కేటీఆర్ గవర్నర్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అటు ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడాన్ని మహేశ్ కుమార్ స్వాగతించారు. ప్రభుత్వానికి కేసీఆర్ సలహాలు ఇవ్వాలని సూచించారు.

# సికింద్రాబాద్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ స్టాప్ రద్దు

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: ఏప్రిల్ 25 నుంచి సికింద్రాబాద్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ స్టాప్‌ను రద్దు చేస్తున్నారు. విశాఖ-లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్రయాణ మార్గాన్ని చర్లపల్లి-అమ్ముగూడ-సనత్‌నగర్ మీదుగా శాశ్వత ప్రాతిపదికన దారి మళ్లిస్తున్నారు. ప్రతిరోజు విశాఖ నుంచి లింగంపల్లికి ఈ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. ఏప్రిల్ 25 నుంచి లింగంపల్లి-చర్లపల్లి మీదుగా వెళ్లనుంది. ఆ రోజు నుంచి సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్ల వైపు వెళ్లదని వాల్తేర్ సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు.

# వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

నివాస్ న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత..మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 65మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గడ్డంపల్లి గ్రామానికి చేరుకున్న వారికి గురువారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు- బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు గడ్డంపల్లి హనుమంతు , బి .గణేష్ కుమార్ మండల అధ్యక్షుడు, గడ్డం రమేష్ అనుగొండ మాజీ సర్పంచ్, సౌరప్ప, రామాంజనేయులు, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రాయుడు, రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గడ్డంపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నేతల స్టేచర్ గురించి కాదుప్రజల ఫ్యూచర్ గురించి ఆలోచించండి బండి సంజయ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13




రైతులను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న బండి సంజయ్అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచన

ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతు భరోసా ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తి చేయరని, పంట నష్ట పరిహారం ఇవ్వరని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా... రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చించాలని బండి సంజయ్ సూచించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని... యాసంగి పూర్తయ్యేంత వరకు నీళ్లు వదలాలని కోరారు. కాలువల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు. 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని సంజయ్ మండిపడ్డారు. ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి రేవంత్ ప్రభుత్వం తప్పించుకోవాలనుకుంటోందని విమర్శించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు

# టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ బీసీ సంక్షేమ శాఖలోని తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు బదిలీ మంత్రి పొన్నం ప్రభాకర్


హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 13



నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరాకేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పలు మార్లు చర్చలు జరిపి నీరాకేఫ్ భవనం దాని పరిధిలో ఉన్న ఆస్తులను తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేస్తూ ఈరోజు ఇరు శాఖల మంత్రులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది. కల్లు గీతా కార్మికులకు అండగా ఉంటూ వారి ఆందోళనను తొలగిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ వారీగా అండగా ఉన్నారు. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న నీరాకేఫ్ టూరిజం నుండి టాడీటాపర్ ఫెడరేషన్ కి బదిలీ అంశం ఒప్పందం పూర్తవడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులకు ధన్యవాదాలు తెలిపారు.

# తపాస్పల్లి కింద ఎండిన పంటలు పశువులకు మేతగా మారుతున్న వరిచేన్లు

సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్




మార్చి 13 సిద్దిపేట యాసంగిలో వరి పంట సాగునీళ్ల లేక ఎండిపోతుండడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు.

తపాస్పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లందక పోవడంతో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట, కొండపాక మండలాల్లో వేల ఎకరాల్లో వరి ఎండిపోతోంది. కండ్ల ముందే పంట ఎండిపోతుండడంతో తట్టుకోలేకపోతున్నారు. కొన్నిచోట్ల ఎండిన పంట పశువులకు మేతగా మారుస్తున్నారు. కొందరు రైతులు ఖర్చులు భరిస్తూ ట్యాంకర్లతో నీటిని తీసుకొచ్చి పొలం పారిస్తూ పంటను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

డెడ్ స్టోరేజీకి చేరిన తపాస్పల్లి రిజర్వాయర్

దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా కొమురవెల్లి మండలం తపాస్పల్లి వద్ద 0.33 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను నిర్మించారు. దీని ఆయకట్టు 82 వేల ఎకరాలు. ఈ రిజర్వాయర్ ఎడమ కాల్వ ద్వారా చేర్యాల, కొమురవెల్లి, కొండపాక, మద్దూరు మండలాల్లో 35 వేలు, కుడి కాల్వ ద్వారా కొమురవెల్లి, చేర్యాల మండలాల్లోని 48 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రెండు ప్రధాన కాల్వల నుంచి 12 డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ద్వారా సాగునీటిని విడుదల చేస్తారు. ఈ కాల్వల ద్వారా చెరువులు, కుంటలు నింపాల్సి ఉన్నా అది జరగకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. జనగామ జిల్లా బొమ్మకూరు నుంచి తపాస్పల్లి రిజర్వాయర్ కు నీటిని ఎత్తి పోయాల్సి ఉన్నా అక్కడ నీరు డెడ్ స్టోరేజీ చేరడంతో నీటిని తరలించే పరిస్థితి లేదు. ఇరవై రోజుల కింద రెండు రోజుల పాటు తపాస్పల్లి రిజర్వాయర్లోకి నీటిని ఎత్తిపోశారు. రిజర్వాయర్ లోకి చేరిన నీటిని ఇతర ప్రాంతాలకు తరలించడంతో చేర్యాల సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాలకు సాగు నీరందని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతుండడంతో తపాస్పల్లి రిజర్వాయర్ సమీపంలోని రైతులు డెడ్ స్టోరేజీ నీళ్లను పైప్ లైన్లు వేసుకుని తోడుకుంటూ వరి పంటను రక్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

పెండింగ్ లో కాల్వ, టన్నెల్ పనులు

సీజన్ ప్రారంభానికి ముందే తపాస్పల్లి రిజర్వాయర్ లో నీళ్లు నిల్వ చేసి అవసరమైన సయయంలో విడుదల చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగనాయక సాగర్ డీ 4 కెనాల్ నుంచి మద్దూరు మండలంలోని ఆరు గ్రామాలకు సాగు నీటిని అందించే ప్రయత్నాలను నంగునూరు మండలానికి చెందిన రైతులు అడ్డుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.330 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి తపాస్పల్లి రిజర్వాయర్ వరకు కొండపాక, కొమురవెల్లి మండలాల్లో దాదాపు 25 కిలో మీటర్ల మేర కెనాల్, టన్నెల్స్ ద్వారా గోదావరి జలాలను తరలించడానికి ప్రణాళిక రూపొందించింది. దీనికి సంబంధించి కొంత మేర పనులు జరిగినా భూసేకరణ, పరిహారం సమస్య తేలకపోవడంతో రెండేళ్లుగా పనులు పెండింగ్ లో ఉన్నాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి

యాసంగిలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వేసిన వరి కండ్ల ముందే ఎండుతోంది. చాలామంది ఎండిన పంటను పశువులకు మేతగా మారుస్తున్నారు. ప్రభుత్వం పంటలు ఎండిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

కొంతం ధర్మేందర్, రైతు చేర్యాల

కొమురవెల్లి మండలం ఐనాపూర్ కు చెందిన రైతు అల్దె స్వామి యాసంగిలో మూడెకరాల్లో వరి వేశాడు. పంట పొట్టకొచ్చే టైమ్ లో తపాసుపల్లి నుంచి నీళ్లు అందక పోవడం, బోర్లు ఎండిపోవడంతో రెండెకరాల పంట ఎండిపోయింది. దీంతో దానిని పశువులకు మేతగా మార్చాడు. ఇప్పుడు మిగిలిన ఎకరం సైతం ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. ఇది ఒక్క స్వామి పరిస్థితి మాత్రమే కాదు తపాస్పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు అందక చాలామంది రైతులు ఎదుర్కొంటున్న సమస్య.

# రేపు తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

మద్యం ప్రియులకు బాధాకరమైన వార్త ఏమి టంటే? రంగుల హెూలీ సందర్భంగా రేపు ఉదయం 6 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయా లని పోలీస్ కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే హెూలీ రోజు బలవం తంగా రంగులు చల్లడం, రహదారులపై ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటివి చేస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. కాగా, హెూలీ సందర్భంగా బీఫ్ దుకాణా లను సైతం ఆ రోజు మూసి వేయాలని నిర్వాహకులను బల్దియా అధికారులు ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్ప వని పోలీస్ శాఖ వెల్లడించింది.

# స్మార్ట్ రేషన్‌కార్డులు జారీ టెండర్లకు పిలుపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

కొత్త రేషన్‌కార్డులను 'స్మార్ట్' కార్డుల రూపంలో ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులు ఉన్నాయి. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అందరికీ స్మార్ట్ రేషన్‌కార్డులు జారీ చేయనుంది. ఈ మేరకు సర్కారు టెండర్లు పిలిచింది. బిడ్ల దాఖలుకు మార్చి 25వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ప్రీబిడ్ సమావేశాన్ని మార్చి 17న నిర్వహిస్తామని పేర్కొంది.


# గుంటూరు పోసాని కృష్ణమురళికి 14 రోజుల రిమాండ్.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 13

పోసానికి ఈనెల 26వరకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి.

# రేపు జనసేన ఆవిర్భావ సభ ప్రారంభం



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 13

ఆంధ్రప్రదేశ్ జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ రేపు (శుక్రవారం) ప్రారంభం అవుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. సా. 3.30 గంటల నుంచి సభ మొదలుకానుందని, 1600 మంది పోలీసులతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆహారం, మంచినీరు అందరికీ అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సభా స్థలంలో 12 అంబులెన్సులు, మెడికల్ బృందాలను సిద్ధం చేశామన్నారు. మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు, సౌకర్యాలు ఏర్పాటు చేశామని వివరించారు.

# రెండో రోజు తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13

నేడు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ

17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం 19న 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సభలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం 21వ తేదీ నుంచి బడ్జెట్‌పై సాధారణ చర్చ ప్రారంభం 27 వరకు వివిధ పద్దులపై చర్చ, అదే రోజు సభ వాయిదా పడే అవకాశం రేపు హెూలీ, 16న ఆదివారం, 20న బడ్జెట్ అధ్యయనం కోసం అసెంబ్లీకి సెలవు 12 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం

# తిరుమలలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్



తిరుమల నివాస్ న్యూస్ మార్చి 13

తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చొద్దన్న కోర్టు కాంక్రీట్ జంగిల్‌గా మారనీయకుండా.. చర్యలు తీసుకోవాలని టీటీడీకి హైకోర్టు ఆదేశాలు భవన నిర్మాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచన ధార్మిక సంస్థల పేరుతో.. అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని వ్యాఖ్య అక్రమ నిర్మాణాలకు అనుమతిస్తూ పోతే.. అటవీప్రాంతం కనుమరుగువుతుందని ఆందోళన.

# ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ తీసుకునేవారికి కీలక సూచనలు




అమరావతి నివాస్ న్యూస్ మార్చి 13

ఏపీలో 'దీపం–2' పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటికీ తీసుకొనివారికి పౌరసరఫరాలశాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ కీలక సూచనలు చేశారు. ఈ నెలాఖరులోగా మొదటి సిలిండర్ను బుక్ చేసుకోవాలని, లేదంటే మూడు సిలిండర్లలో మొదటికి కోల్పోతారని తెలిపారు. ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్లు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 97లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నట్లు వెల్లడించారు.

# ఎస్ ఎల్ బి సి టన్నెల్‌లో 20వ రోజు రెస్క్యూ ఆపరేషన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 13

తెలంగాణ ఎస్.ఎల్.బి.సి టన్నెల్‌లో గల్లంతైన వారి ఆచూకీ కోసం 20వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. జీపీఆర్, కాడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేస్తున్నారు. ఇప్పటికీ మృతదేహాల ఆనవాళ్లు దొరకలేదని అధికారులు ప్రకటించారు. డీ1 ప్రాంతంలో శిథిలాల కింద ఉండొచ్చని రెస్క్యూ టీమ్స్ భావిస్తున్నాయి. మరో ఏడు మృతదేహాల కోసం సెర్చ్ చేస్తున్నారు. దీంతో, రోబో యంత్రాలతో డేంజర్ జోన్ తవ్వేందుకు వారు ప్లాన్ చేస్తున్నారు.

# ఆర్ టీ సి కాంప్లెక్స్ అక్రమ వసూళ్లు

## ఇద్దరిపై కేసు, రౌడీ షీట్ పునరుద్ధరణ

హైద్రాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 13



ములుగు జిల్లా నూగూరు వెంకటాపుర మండలకేంద్రంలోని ఆర్.టీ.సి కాంప్లెక్స్ తమదేనంటూ అక్రమంగా వసూళ్లకు పాల్పడిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భద్రాచలం ఆర్.టి.సి అధికారుల ఫిర్యాదు మేరకు నిఖిల్‌ను. అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడు కిరణ్ వర్మ పరారీలో ఉన్నాడు.

రౌడీ షీట్ పునరుద్ధరణ

కిరణ్ వర్మపై గతంలో నమోదైన క్రిమినల్ కేసుల నేపథ్యంలో హైకోర్టు రౌడీ షీట్‌ను కొట్టి వేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం, ఒక వ్యక్తిపై మూడు లేదా అంతకంటే ఎక్కువ క్రిమినల్ కేసులు నమోదైతేనే, రౌడీ షీట్ పెట్టవచ్చని. స్పష్టం చేసింది. అప్పటి వరకు కిరణ్ వర్మపై ఉన్న. కేసులు వేంకటపతి రాజు, తగరం పోతు రాజు సంబంధితవి మాత్రమే కావడంతో హైకోర్టు రౌడీ షీట్‌ను రద్దు చేసింది.

అయితే తాజాగా ఆర్టీసీ కాంప్లెక్స్ అక్రమ వసూళ్ల కేసు నమోదవడంతో, మూడో క్రిమినల్ కేసు కూడా నమోదయింది. గౌరవ హైకోర్టు చీఫ్ జస్టిస్ సూచనలు మేరకు మూడు కేసుల, పరంగా కిరణ్ వర్మపై, రౌడీ షీట్ మళ్లీ నమోదు చేశారు.

రాజకీయ మద్దతు లేనని క్లారిటీ

ఈ వ్యవహారంలో ఏ రాజకీయ నాయకుడి జోక్యం లేదని, అన్ని. చట్టపరమైన ప్రాతిపదికల మీదనే చర్యలు తీసుకున్నామని అధికార వర్గాలు వెల్లడించాయి. కొందరు సీనియర్ మంత్రుల మద్దతుతో కిరణ్ వర్మ తన అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు వస్తున్న ప్రచారం నిరాధారమని స్పష్టం చేశారు.

బి.ఆర్.ఎస్–బి.జె. పిపొత్తు, రాజకీయ పరిణామాలు

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బి.ఆర్.ఎస్ పార్టీ, బీజేపీకి మద్దతు పలికి ఎనిమిది, ఎంపీ సీట్లు గెలవడానికి సహకరించింది. కానీ, ఇటీవల పార్టీ వ్యూహంలో మార్పు తీసుకువచ్చింది. మాజి సీ.ఎం కేసీఆర్ తన పార్టీ క్యాడర్‌కు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆదేశించారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన ఏం.ఎల్.సి ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను నిలబెట్టకుండా బీజేపీకి మద్దతు తెలిపింది. ఈ నేపథ్యంలో, సీనియర్ గుడవర్తి, నరసింహ మూర్తి కిరణ్ వర్మకు మద్దతు ఉన్నట్లు వస్తున్న వార్తలు అసత్యమని స్పష్టమైంది. తన అక్రమ వ్యాపారాలకు సంబంధించి అధికారులను బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం కోసమే కొందరు మంత్రుల పేరును దుర్వినియోగం చేస్తున్నారని సమాచారం.

తదుపరి దర్యాప్తు

నిందితుడు కిరణ్ వర్మను త్వరలో అరెస్ట్ చేసి, పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# కాసేపు ఉపాధ్యాయుడుగా మారి గణితం బోధించిన డి,ఈ, ఐటిడిఎ స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్

## విద్యార్థులు చిన్ననాటి నుంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి

## విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు వితరణ





నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు గురువారం నాడు సందర్శన నిమిత్తం విచ్చేసిన ఐ టి డి ఏ డివిజనల్ ఇంజనీర్, స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్. ఈ సందర్భంగా హాస్టల్ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజన, వసతినీ పరిశీలించారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థులతో తరగతి గదిలో గణితము సులువుగా ఎలా నేర్చుకోవాలో పలు సూచనలు సలహాలు అందజేసారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడడానికి తమ లక్ష్యాలు డాక్టరు టీచర్ ఇంజనీర్లు కావాలని కోరికను అంతర్లీనంగా ఏర్పాటు చేసుకొని కష్టపడాలని అన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్ గిరిజన విద్యాభివృద్ధి పట్ల విశేష కృషి చేస్తున్నారని, దానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన చేసి మంచి ఫలితాలకు కృషి చేయాలని ముఖ్యంగా పదో తరగతిలో 100% ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. "ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో"... విద్యార్థులకు ఏదో తోచిన సహాయం చేయాలని తపనతో అనునిత్యం గిరిజన విద్యాభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తూ.. విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు కానీ, ఫ్యాన్లు కానీ ఇతర వస్తువు కానీ అందించి వారి మనసును దోచుకుంటున్న స్పెషల్ ఆఫీసర్ కు పాఠశాల హెచ్ఎం ఎల్. రామారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హెూలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి-డీఎస్పీ రవీందర్ రెడ్డి

పటాన్ చేరు: మార్చ్ 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)



హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని గురువారం సాయంత్రం పటాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. హెూలీ పండుగను పురస్కరించుకొని సబ్ డివిజన్ ప్రజలకు పోలీసు శాఖ తరపున హెూళి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని ఇదే నెలలో రంజాన్ పండగ ఉపవాసాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, మసీద్ ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని డిఎస్పి రవీందర్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. సబ్ డివిజన్ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతి ని తెలియజేయాలని సూచించారు., ఈ కార్యక్రమంలో పటాన్చెరు సీఐ వినాయక రెడ్డి, అమీన్పూర్ సిఐ నరేష్, బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, ఎస్సైలు ఎస్ఐ లక్ష్మారెడ్డి, గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి, జిన్నారం ఎస్సై నాగలక్ష్మి, హత్నూర ఎస్సై సుభాష్ సిబ్బంది ముస్లిం సోదరులు పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట : మండల పరిధిలోని వినాయకపురం సమీపంలోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో బుధవారం శ్రీరామ ఆగ్రో సర్వీసెస్, భద్రాద్రి బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి రక్తదానం చేయగా,శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయా సంస్థల బాధ్యులు మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని సికిల్ సెల్ అనీమియా, తలసేమియా బాధితులకు ఉచితంగా అందిస్తామని, గిరిజన ప్రాంతంలో నిర్వహించిన శిబిరానికి మంచి ఆదరణ రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జే.రమేష్, జీఎం కృష్ణ, శ్రీకాంత్, మేనేజర్ బి రాజు, రవిచంద్ర, తిరుపతిరావు, సింధు, కిషోర్, సన్నీ, లోకేష్, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గుంజీలు తీసిన హెడ్మాస్టర్ కు మంత్రి లోకేష్ అభినందనలు



**విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 13**

విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ.పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని. విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు గారూ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం. శ్రీ నారా లోకేష్

## మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ మధ్య ఎంవోయూ



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 13**

ఏపీలో 2లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్న మైక్రోసాఫ్ట్. ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఏడాదిలో 2లక్షల మందికి శిక్షణ. మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ మధ్య ఎంవోయూ. ఐటీ, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారుచేయడమే లక్ష్యం.


## ప్రాపర్టీ టాక్స్ పెండింగ్ ఆసుపత్రి సీజ్




**హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 13**

కాచిగూడలోని ప్రతిమ ఆసుపత్రి రూ. 37 లక్షల ప్రాపర్టీ టాక్స్ చెల్లించకపోవడంతో సీజ్ చేసిన జి హెచ్ ఎం సి అధికారులు గతంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం ప్రాపర్టీ టాక్స్ తో పాటు రూ.6 లక్షల వరకు ట్రేడ్ లైసెన్స్ పెండింగ్ ఉందన్న జి హెచ్ ఎం సి అధికారులు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు



[Memo No.145/Elecs.D/2025-34, Office of the Chief Electoral Officer, Andhra Pradesh, dated:13.03.2025]

**FORM - 21A**

[See Rule 11(1)]

Declaration of the Result of Election under sub-section (2) of section 53 of the Representation of the People Act, 1951.

ELECTION TO THE A.P. LEGISLATIVE COUNCIL, 2025
BY THE MEMBERS OF THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

In pursuance of the provisions contained in sub-section (2) of section 53 of the Representation of the People Act, 1951, read with sub-rule (1) of Rule 11 of the Conduct of Elections Rules, 1961, I declare that-

| | |
|---|---|
| **KAVALI GREESHMA PRASAD** D.No.77-8, Srikakulam Road, Rajam, Vizianagaram District-532127. | Sponsored by **TELUGU DESAM** |
| **B. TIRUMALA NAIDU** H.No.HIG-52, AP Housing Board Colony, Adoni Village & Mandal, Kurnool District-518302. | Sponsored by **TELUGU DESAM** |

2 ANDHRA PRADESH GAZETTE EXTRAORDINARY [PART-V

| | |
|---|---|
| **NAGENDRA RAO KONIDELA** 16-178/1, New NH-216 Bypass Road, Gollaprolu, Chebrolu, Kakinada, Andhra Pradesh-533449. | Sponsored by **JANASENA PARTY** |
| **RAVICHANDRA BEEDA** 10-30-12, Janatapeta South, Kavali, SPS Nellore District, Andhra Pradesh-524201. | Sponsored by **TELUGU DESAM** |
| **SOMU VEERRAJU** D.No.71-9-33/6, Tarakarama Nagar, Spinning Mill Colony, Bathina Nagar, Rajahmundry-533106. | Sponsored by **BHARATIYA JANATA PARTY** |

have been duly elected to fill the seats in that House of 5 Members retiring on 29.03.2025 on the expiration of their term of Office.

A.P. Assembly Buildings,
Velagapudi,
Guntur-522238.

(Sd/)
*Returning Officer &*
*Deputy Secretary to State Legislature.*

Date:13.03.2025.

**VIVEK YADAV**
*Chief Electoral Officer,*
*Andhra Pradesh.*

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 13**

ఏపి ఎమ్మెల్యే కోటా 5 ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

## హెూలి పండుగ శుభాకాంక్షలు"

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి నివాస్ న్యూస్ మార్చి13**

హెూలీ పండుగ జరుపుకునే తెలుగు ప్రజలందరికీ హెూలీ పండుగ సందర్భంగా గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మీ అందరి జీవితాల్లో రంగులు మరియు ఆనందం నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ హెూలి వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు. మీ కుటుంబంతో కలిసి హెూలిని ఆనంద జీవితం సాగాలని కొత్త కొత్త రంగుల ప్రపంచ కలలను సాకారం చేసుకోవాలని వారు కోరారు. హెూలీ పండుగ సందర్భంగా మరో సారి తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు వారు తెలిపారు.


# ప్రపంచ కిడ్నీ దినోత్సవం

### పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష



ప్రపంచ కిడ్నీ దినోత్సవం మార్చి రెండవ గురువారం జరుపుతారు. పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష మాట్లాడుతూ మూత్రపిండాలు పట్ల అందరూ అవగాహన కల్గిఉండాలని అవి రక్తం నుండి వ్యర్ధపదార్థాలు అదనపు ద్రవాలు మరియు విష పదార్థాలను ఫిల్టర్ చేసి మూత్రాన్ని ఏర్పరచడానికి బాధ్యత వహించే ముఖ్యమైన అవయవాలు అవి ఎలక్ట్రోలైట్ సమతుల్యత రక్తపోటు మరియు ఎర్ర రక్త కణాలు ఉత్పత్తిని కూడా నియంత్రిస్తాయి. ఈ సంక్లిష్టమైన వడపోత ప్రక్రియ మొత్తం శారీరక విధులను నిర్వహించడానికి మరియు మనల్ని ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా డయాబెటిక్, రక్తపోటు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు కచ్చితంగా చాలా జాగ్రత్తగా ఉండాలి లేదంటే వారికి కిడ్నీ పనితీరు కోల్పోయి కిడ్నీ సమస్యలు బారినపడే అవకాశం ఉంది.మూత్రపిండాల్లో రాళు ,,ఇన్ పెక్షన్ వల్ మూత్రవిసర్జన లో మార్పులు, నడుమునొప్పి,పాదాలువాపు,అలసట.వంటి సమస్యలు ఉన్నప్పుడు నెప్రాలిజిస్ట్ సలహాలు తీసుకోవాలి నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉంది.కనుక దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు, సలహాలు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. డాక్టర్ పసుపులేటి శిరీష తెలిపేరు.ఈకార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్



రాజంపేట నియోజకవర్గం అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ : హెూలీ అనేది రంగుల పండుగ హిందువుల వసంతకాలంలో వచ్చే ఈ పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు భారతదేశంలోనే పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశ్ లో డోల్ ధోల్ యాత్రా ధోల్ జాత్రా లేదా బసంత ఉస్తాబ్ వసంతోత్సవ పండుగ అని హెూలీ పండుగను బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణుడికి సంబంధిత ప్రదేశాలైన మధుర బృందావనం నందగావ్ బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారు ఈ ప్రదేశాలు 16 రోజులపాటు పర్యాటక కేంద్రాలుగా సందర్శకులతో చాలా రద్దీగా ఉంటాయి దుల్ హెతి దలండి దులెండి అని కూడా పిలిచే హెూలీ ఉత్సవ రోజున రంగుల పొడిని రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు హిరణ్యకశ్యపుని చెల్లెలైనా హెూలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు దీనిని హోలిక దహను హోలికను కాల్చడం లేదా చోటీ హెూలీ చిన్న హెూలీ అని అంటారు హిరణ్య కశ్యపుని హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటల్లో వేసినప్పుడు దైవ లీలలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు హెూలిక ఈ మంటలలో దహనమైంది కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహల్లాదుడు అతని ఆపరా భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు ఆంధ్రప్రదేశ్లో హెూలిక దహనును కామా దహనం అని ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో తదుపరి వారాల్లో వచ్చే చివరి పాల్గొనమాసం ఫిబ్రవరి మార్చి పాల్గొనమా పూర్ణిమ పౌర్ణమి రోజున జరుపుకుంటారు కొన్ని రోజుల తరువాత పాల్గొన బహుళ పంచమి పౌర్ణమి కి ఐదు రోజు న పండుగ ముగింపున సూచిస్తూ రంగులతో రంగ పంచమి ఉత్సవాన్ని జరుపుకుంటారు అని రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ తెలిపేరు

## పిల్లల అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : అనాధ,వృద్ధుల ఆశ్రమాల్లో ని నిరాశ్రయులైన వారి సరైన వివరాలు లేకపోవడం, రిజిస్టర్స్ సరిగా నిర్వహించుకోవడం,ఆశ్రమం పరిసరాలు,సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి జి. భాను మతి ఆగ్రహం వ్యక్తం చేసారు.అశ్వారావుపేట మండలంలోని అశ్వారావుపేట,వినాయకపురం లో గల అనాధ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగా ఉండడం వలన వచ్చిన అనాధ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ,కిచెన్ రూమ్,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.అనాధ శరణాలయం ను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు,అడ్వకేట్ మెందు రాజ మల్లు,ఎస్.ఐ ఊకే రామ్మూర్తి,ధనుష్కోటి పాల్గొన్నారు.


# వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం విజయ రాములు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భారతదేశంలో వందేళ్ళ ప్రజా పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య సమావేశంలో మాట్లాడారు. ముందుగా శతజయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొంటారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. బిజెపి పూర్వరూపం జనసంఘ్ అన్నారు. అనేక రూపాలు మార్చుకొనినేడు బిజెపిగా మారిందన్నారు. 1885లో జాతీయ కాంగ్రెస్ గా అవతరించిన కాంగ్రెస్ అనేక రూపాలు మార్చుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయిందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే పేరుతో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలోకమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ కోసం పోరాడింది అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర దేశంలో ఏ పార్టీకి లేదన్నారు. 1952 లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి నెహ్రూ కంటే అధిక మెజార్టీతో ఎంపీగా గెల్పొందారున్నారు. ఆనాటి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించింది కూడా రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంతో సంబంధం లేకుండా తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల



అభ్యున్నతి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. ఘన చరిత్ర గల సిపిఐ శతజయంతి ఉత్సవాలు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 23న భగత్ సింగ్ జయంతి రోజు జరుపుకోవటం గర్వకారణం అన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ, దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో గొప్ప సభ జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పోరాట ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు.సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్ , విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## 79వ వార్డులో పలు విద్యుత్ లైట్లను ప్రారంభించిన కార్పొరేటర్ రౌతు శ్రీను



**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 13**

కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలను దపదపాలు నెరవేర్చుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు కార్యచరణ అభివృద్ధిలో భాగంగా దేశపాత్రునిపాలెంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సహకారంతో పలు ప్రదేశాలలో రింగు లైట్లు స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహా విశాఖ నగరపాలక సంస్థ 79 వ వార్డు లంకలపాలెంలో స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఎస్సీ కాలనీలో, స్మశాన వాటికలో, కరణం వీధిలో, శివాని నగర్లో, మరిడి మాంబ కాలనీలో, లంకలపాలెం జంక్షన్ లో వినాయక నగర్ లో రింగు లైట్లు ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎర్ర కోటేశ్వరరావు , దాసరి రామారావు , రౌతు వరాహ నరసింహమూర్తి, గనిరెడ్డి రామారావు , అప్పికొండ కృష్ణ, అప్పికొండ నర్సింగు, అప్పికొండ నరసమ్మ, అర్జును, ఎర్ర అప్పలరాజు, కర్రీ జువ్వలు, మాలతి ,అన్నపూర్ణ తదితర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ వంశి రెడ్డి



**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 13**

మహా విశాఖ నగరపాలక సంస్థ 74వ వార్డు దయాల్ నగర్, పాత సంగంపాక గ్రామంలో వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి వార్డు పర్యటన కార్యక్రమంలో నిర్మాణంలోనున్న కమ్యూనిటీ హాల్ పనులు పరిశీలించారు వార్డు ప్రజలను ఉద్దేశించి వంశి రెడ్డి మాట్లాడుతూ జీవీఎంసీ అన్ని వార్డుల్లో 74 వ వార్డును అభివృద్ధిలో ప్రథమ స్థానముగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వార్డు సమస్యలను పరిష్కరించటంలో జీవీఎంసీ అధికారులను రాజకీయ నాయకులను ఒప్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు వార్డులో సీ సీ రోడ్, కల్వర్టు అతి చెరువులోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు.వార్డు ప్రజలందరూ జీవీఎంసీ సిబ్బందికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరించే వాహనాలకు అందించి, నివాసగృహాల చుట్టూ శుభ్రత పాటిస్తూ ఆరోగ్యమంతమైన జీవితం సాగించాలని హితవపలికారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, ఎన్ వై నాయుడు దుర్గారెడ్డి గ్రామ పెద్దలు, మహిళలు యువకులు గ్రామ కమిటీ వారు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి మరియు కరువు భత్యంను ప్రకటించాలి

### టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్






**నివాస్ న్యూస్ ఇల్లందు**

టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ అధ్యక్షతన టి ఎస్ టి టి ఎఫ్ ఇల్లందు మండల కమిటీ సమావేశం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ సమావేశానికి టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి మరియు కరువు భత్యంను వెంటనే ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆశ్రమ పాఠశాల పరిధిలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు భాషా పండితుల పోస్టులు అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలి. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని, కులగణన సర్వే నందు పనిచేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే మంజూరు చేస్తూ....వారికి సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో అన్ ట్రెయిన్డ్ గా నియామకము పొందిన ఉపాధ్యాయులకు నియామకపు తేదీ నుంచి సర్వీస్ పరిగణలోకి తీసుకొని పదోన్నతులు కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు మండల కమిటీ అధ్యక్షులుగా రాజు, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందు మండల విద్యాశాఖ అధికారి టి వి అర్ యం.స్వామి, రాష్ట్ర సహ అధ్యక్షులు యల్. రామదాస్,రాష్ట్ర కోశాధికారి శ్యామ్లాల్,రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్,కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఇల్లెందు మండల అధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి శ్రీను, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు లక్ష్మణ్, నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు సత్తులాల్, ఉపాధ్యాయులు వినోద్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## 16 ఎకరాల ఆస్తి పంచి ఇచ్చినా

### పెన్షన్ కోసం 89 ఏండ్ల తండ్రిని ఇంటి నుండి గెంటేసిన కొడుకులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

మార్చి 13 నలుగురు కొడుకులు ఉన్నా అన్నం పెట్టే వాడే లేడు, నన్ను పెన్షన్ కోసం ఇంటి నుండి గెంటేసారు అంటూ ప్రజావాణి వద్ద వృద్ధ తండ్రి ఆవేదన నడవడానికి కూడా చేతగాక చక్రాల కుర్చీలో కూర్చున్న ఈయన పేరు పిల్లల నారాయణ. విశ్రాంత ఉపాధ్యాయుడు వయసు 89 ఏళ్లు. కమలాపూర్ మండలం గూడూరుకు చెందిన ఈయనకి నలుగురు కుమారులు. ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు కాగా. ఒకరు గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నారు తాను సంపాదించిన 16 ఎకరాల భూమిని అందరికీ సమానంగా పంచి ఇచ్చి. పింఛను డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. భార్య మరణించింది. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ముగ్గురు కుమారులు ఇటీవల పింఛను డబ్బుల కోసం వేధిస్తూ.ఇంటికి తాళం వేసి తనను బయటకు గెంటేశారని ప్రజావాణికి వచ్చి గోడు చెప్పుకున్న వృద్ధుడు ప్రస్తుతం అదే ఊళ్లో అద్దె ఇంట్లో ఉంటున్నానని, కుమారులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.

## 'దేశ వ్యాప్తంగా 5జీ సర్వీసు'




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 13**

భారతదేశంలో ప్రస్తుతం దేశనలుమూలల 5జీ సర్వీసు లభిస్తోందని కేంద్రం తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న 776 జిల్లాల్లో 773 జిల్లాలకు ఈ సర్వీసు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించింది. టెల్ కమ్ సంస్థలు ఇచ్చిన సమాచారం మేరకు అన్ని రాష్ట్రాల్లో 4.69 లక్షల 5జీ మొబైల్ టవర్స్ ఏర్పాటు అయినట్లు పేర్కొన్నది. భారతదేశంలో టెల్ కమ్ రంగం అభివృద్ధి చెందుతోందనడంలో ఇది నిదర్శనం అని తెలిపింది.

## త్రిబుల్ ఎక్స్ అధినేత మృతి




**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ మార్చి 13**

తమిళనాడు నుంచి గుంటూరు వచ్చి త్రిబుల్ ఎక్స్ సోప్ అనే వ్యాపార సంస్థ ప్రారంభించి అంచలంచెలుగా గుంటూరు నగరంలో ఎదిగి ఎంతోమందికి తన సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఎన్నో దైవ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వితరణ చేసిన మానవతవాది, పరోపకారి, సామాజిక సేవకులు, స్నేహశీలి శ మాణిక్వేల్ నేడు(13/3/25) ఆకస్మికంగా మరణించారు. అరండల్ పేట 10/2 లో ఉన్న ఆయన స్వగృహంలో హాస్పటల్ నుంచి బాడీ తీసుకువచ్చి ఉంచారు.వారి పవిత్ర ఆత్మకు మంచి సద్గతి లభించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

## రేపు సెలవుఎల్లుండి నుంచి ఒంటిపూట బడులు



**ఏపీ/తెలంగాణ నివాస్ న్యూస్ మార్చి 13**

తెలుగు రాష్ట్రాల్లో 'హెూళీ' సందర్భంగా రేపు విద్యా సంస్థలకు సెలవు ఉండనుంది. ఎల్లుండి నుంచి విద్యార్థులకు ఒంటి పూట బడులు మొదలు కానున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సా. 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు ఉంటాయి. ఆ తర్వాత వేసవి సెలవులు ప్రకటించనున్నారు

## హుజురాబాద్ జామ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ మరియు విందు భోజనం,,,,






హుజురాబాద్ నియోజకవర్గం నివాస్ న్యూస్ ఛానల్ ప్రతినిధి మార్చ్ 13, హుజురాబాద్ పట్టణంలోని జామ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారి నివాసంలో ఇఫ్తార్ విందు మరియు విందు భోజనాలు హుజురాబాద్ పట్టణ ముస్లిం సోదరులకు ఈరోజు ఇఫ్తార్ విందు ముజాహిద్ హుస్సేన్ ఇంటివద్ద ముస్లిం సోదరులకు ఇచ్చారు, ఇట్టి కార్యక్రమంలోనే హుజురాబాద్ ముస్లిం యువకులు మరియు మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు ఇఫ్తార్ విందులో భాగంగా ప్రత్యేకంగా (దువా ) మౌలానా సాబ్ చేశారు, ఇట్టి కార్యక్రమంలో మౌలానా ఇమ్రాన్ సహబ్, మొహమ్మద్ ముఖీద్ అహ్మద్, మాజీ కౌన్సిలర్, ఇమ్రాన్, ఫసి, మునీరుద్దీన్, తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు,,,,


## మీడియా స్వేచ్ఛపై పోలీసు పెత్తనం

### ప్రజాస్వామ్యానికి పెనుముప్పు!

### మీడియా గొంతు నొక్కే వ్యవస్థతో ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు

**మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో ధర్మపీఠం. కానీ తెలంగాణలో జర్నలిస్టుల పట్ల పోలీసు వ్యవస్థ అవలంబిస్తున్న తీరును చూస్తుంటే, ప్రజాస్వామ్య వ్యవస్థే సంక్షోభంలో పడిందనే అనిపిస్తోంది. నల్లబెల్లి ఎస్ఐ వేధింపుల కారణంగా "మన దునియా" దినపత్రిక ఎడిటర్ ఆకుల సుధాకర్ ఆత్మహత్యాయత్నం చేయాల్సిన పరిస్థితి రావడం, అధికార యంత్రాంగం ప్రజాస్వామ్య మూలాలను నేలరాస్తోందని స్పష్టం చేస్తోంది. ఈ సంఘటనపై అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా స్పందించారు**



హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చి 13 "మీడియా గొంతు నొక్కడం అంటే ప్రజాస్వామ్య హత్యే. జర్నలిస్టులు ప్రజాస్వామ్య రక్షకులు, ప్రభుత్వ తప్పిదాలను వెలుగులోకి తీసుకురావడమే వారి బాధ్యత. అలాంటి వారిని వేధించడం, బెదిరించడం అత్యంత భయంకర పరిణామం. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి."

పోలీసు వ్యవస్థలో అవినీతి ప్రజల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి

పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణ కోసం ఉద్దేశించబడింది. కానీ కొంతమంది అధికారుల అహంకార పోకడల వల్ల ఈ వ్యవస్థ న్యాయాన్ని అమలు చేయాల్సింది పోయి ప్రజలను భయపెట్టే హింసాయంత్రంగా మారుతోంది. ప్రజలు న్యాయాన్ని ఆశించి పోలీస్ స్టేషన్కు వెళ్లినపుడు, అక్కడ అధికార దుర్వినియోగానికి గురవుతున్న అనేక ఉదాహరణలు ఉన్నాయి.

ఇంత తీవ్రమైన ఘటన జరిగి కూడా, పోలీసు శాఖ మౌనంగా ఉండడం అత్యంత బాధాకరం. ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హామీ ఇస్తామని చెబుతుంటే, పోలీసులు జర్నలిస్టులను వేధిస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు నష్టం కలిగించేలా ఉంది.

మీడియా నిజాలు వెలుగులోకి తేవాలంటే, పోలీసులు అడ్డుపడాలా?

మీడియా అనేది ప్రజలకు నిజాలను అందించేందుకు కట్టుబడిన వ్యవస్థ. కానీ, ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు పోలీసు వ్యవస్థలో అవినీతిని బహిరంగంగా బయటపెడుతున్నాయి.

1. కోదాడ ఘటన: ఒక జర్నలిస్టు పోలీసుల అక్రమ కార్యకలాపాలపై రిపోర్ట్ చేయగానే, అతడిపై అబద్ధపు కేసులు నమోదు చేయడం.
2. వరంగల్ ఘటన: రౌడీషీటర్లను ప్రశ్నించిన జర్నలిస్టులను అక్రమంగా అరెస్ట్ చేయడం.
3. నల్లబెల్లి ఎస్ఐ కేసు మీడియా ఎదుగుతూనే ఉంటే, పోలీస్ వ్యవస్థ తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు జర్నలిస్టులను మౌనం పాటించమని బెదిరించడమేనా?



పోలీసు వ్యవస్థలో ఉన్న కొన్ని అవినీతి పురుగుల వల్ల, నిజాయితీగా పనిచేసే అధికారుల పరువుకు మచ్చ తెచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో మీడియా తప్పక ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఇది!

ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతతో తీసుకోవాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యం.

తక్షణ చర్యలు తీసుకోవాలి:

నల్లబెల్లి ఎస్ఐపై సస్పెన్షన్ విధించాలి.

జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి.

మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి.

పోలీసు వ్యవస్థలో అవినీతిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి.

పత్రికా స్వేచ్ఛను హరిస్తే, దానిని నేరంగా పరిగణించేలా చట్ట సంస్కరణలు తీసుకురావాలి.

"గొంతు నొక్కితే – ప్రజాస్వామ్యం మూగబోతుంది"

మీడియా ప్రజాస్వామ్య పునాది. నిజాలను వెల్లడించడం, ప్రజలకు సమాచారం అందించడం జర్నలిస్టుల కర్తవ్యం. కానీ, మీడియా గొంతు నొక్కే ప్రయత్నం అంటే, ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమే. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటుందా? లేక జర్నలిస్టులు న్యాయం కోసం మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి వస్తుందా?

"నిజం ఎప్పుడూ నశించదు – కానీ దాన్ని అణచివేసే వ్యవస్థలు మాత్రం చరిత్రలో చెడ్డపేరు తెచ్చుకుంటాయి!"

## ఢిల్లీలో బ్రిటిష్ పర్యటకురాలిపై లైంగికదాడి



**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్: ఢిల్లీలో మరో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో పరిచయమైన బ్రిటిష్ పర్యటకురాలిపై ఇద్దరు లైంగికదాడికి పాల్పడ్డారు. ఢిల్లీలోని ఓ హెూటల్లో పరిచయం అయిన వ్యక్తితో పాటు, మరో వ్యక్తి కలిసి ఆమెపై లైంగికదాడి జరిపినట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయాన్ని అధికారులు బ్రిటిష్ హై కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# ఉప్పు సత్యాగ్రహంపై విద్యార్థులకు అవగాహన



యర్రగొండపాలెం :నివాస్ న్యూస్ ప్రతినిధి యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహం గురించి బిఏ చదువుతున్న విద్యార్థులు బుధవారం నాటక రూపంలో ప్రదర్శించారు. 1930 మార్చి 12వ అహమ్మదాబాద్‌లోని శబర్‌మతి ఆశ్రమంలో చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం గురించి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్‌నాయుడు, డాక్టర్ పి ప్రదీప్ మాట్లాడుతూ ఉప్పుపై ఆంగ్లేయ ప్రభుత్వం పన్ను విధించడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేపట్టిన మహోజ్వలమైన ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి 1930వ సంవత్సరం మార్చి 12వ తేదీన మహాత్మాగాంధీ దండియాత్రను ప్రారంభించారు. గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించినప్పుడు, ఇది కోట్లాది భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనడానికి స్ఫూర్తినిచ్చింది. గుజరాత్ సముద్రం తీరం వెంబడి 400 కిమీల పాటు సాగిన మహాత్ముని యాత్ర 1930వ సంవత్సం ఏప్రిల్ ఆరో తేదీన దండిని చేరుకుంది. అక్కడే, మహాత్ముని సమక్షంలో వేలాదిగా ప్రజలు చట్టవిరుద్ధంగా సముద్ర జలాల నుంచి సొంతంగా ఉప్పును తయారు చేశారు. చట్టాలను ఉల్లంఘించి గాంధీజీ అరెస్టయ్యారు. ఈ ఉద్యమంలో భాగంగా మద్యపానశాలలు, విదేశీ వస్త్ర దుకాణాల ముందు ధర్నా, రాస్తారోకో వంటి నిరసన కార్యక్రమాలు అహింసాయుతంగా నిర్వహించారు. గాంధీజీ పిలుపుతో దేశం నలువైపుల నుంచీ ఉద్యమ నాయకుడి సారథ్యంలో ప్రజలు నిరసనలు తెలిపారు. అస్సాంలోని సిల్హెట్, బెంగాల్‌లోని నౌఖాలీ, మద్రాస్ రాష్ట్రంలోని మద్రాస్, ఆంధ్ర, కేరళలోని కాలికట్, ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్, నేటి పాకిస్తాన్‌లోని (ఆనాటి భారత్) పెషావర్ తదితర ప్రాంతాల్లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం వివిధ రూపాల్లో జరిగింది. గహర్వాల్ ప్రాంతంలో ప్రజలపై కాల్పులు జరపడానికి సైనికులు నిరాకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో వస్త్ర పరిశ్రమ కార్మికులు సమ్మెకు దిగారు. 'ఎత్తిన జెండా దించని' ఉద్యమం కూడా ఇందులో భాగంగా ప్రారంభమైంది. తోట నర్సయ్య నాయుడు ఆంధ్రలో ఎత్తిన జెండా దించని స్వాతంత్ర్యయోధుడిగా కీర్తిపొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు నదిపై చప్టా నిర్మించాలి: సిపిఎం



టంగుటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఈ రోజు చింతలపాలెం, రామనాథపురం గ్రామాల్లో పర్యటన చేసింది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న పాలేరుపై చప్టా లేనందున, రోడ్డు లేనందున తాము చాలా ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామాల ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ బృందానికి చప్టా నిర్మించాల్సిన ప్రాంతాన్ని, గుంతలు పడి, ఇసుకతో ఉన్న రోడ్డును చూపించి రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రామనాథపురం గ్రామంలో రోడ్డుకు ఒక వైపు నందనవనం పంచాయతీలో, రెండోవైపు పలుకూరు పంచాయతీలో ఉండటం వల్ల తమకు చాలా ఇబ్బంది కరంగా ఉందని ప్రజలు బృందానికి తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జీ శ్రీనివాస్, టీ రాము, వి మోజెస్, తానికొండ నారాయణరావు, తన్నీరు సుబ్బారావు, దావులూరి కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

# యువతకు, విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం

పల్నాడు : నివాస్ న్యూస్ ప్రతినిధి కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మరి నాయకుల కోరిన విధంగా ప్రభుత్వ నియమ నిబంధన అనుసరించి మట్టిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. మట్టిని ఎవరు తీసుకెళ్తున్నారు అనేదానిపై నిగా ఉంచాలని అన్నారు.

# టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి : ఏఐఎస్ఎ




తిరుపతి (క్యాంపస్) :నివాస్ న్యూస్ ప్రతినిధి టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలని ఏఐఎస్ఎ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో స్థానిక ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ఉపాధ్యక్షులు ఆచార్య భాస్కర్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు రాక విద్యార్థులు అల్లాడిపోతుంటే మరోపక్క పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలి అంటే టర్న్ ఫీజు కచ్చితంగా చెల్లించాలి అనే నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే విద్యార్థులు ఏం చేస్తారు అని వారు విమర్శించారు. టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ సెమిస్టర్ పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ అధ్యక్షు కార్యదర్శి రంజిత్ కుమార్, చిన్న, నాయకులు రాజు, వేణు, కృష్ణవంశీ, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండు పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు




కడపఅర్బన్: నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 200 మంది బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉండే 150 కిలోల ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం యువ ఆధికారి సైదా నాయక్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాగుణం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతలు కలిగి ఉండాలని తెలిపారు. వారు నిర్వర్తించాల్సిన విధులను గురించి వివరించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని సమాజంలో స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎన్.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రి శాఖ సహకారంతో ప్రతి ఏటా ఒక పబ్లిక్ ప్లేస్‌లో సామూహిక స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్లో చేపట్టామన్నారు. విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్న ఇతరులను భాగస్వామ్యం చేయాలన్నారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక




2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!



కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్లు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ



రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.

**నివాస్ న్యూస్ సినిమా**

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.